వైభవంగా ఆషాఢ బోనాలు

- బాలంరాయి, సీతాఫల్‌మండిల్లో వేడుకలు
- జమిడికె మోతలు, పోతరాజుల నృత్యాలు
- అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన భక్తులు

మారేడ్‌పల్లి అంబేద్కర్‌నగర్ బస్తీలోని నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

బీఆర్‌నగర్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సీతాల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

మారేడ్‌పల్లి, ఆగస్టు 4: కంటోన్మెంట్ మూడో వార్డు బాలంరాయిలోని దండు మారెమ్మ ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పోతరాజుల నృత్యాలు, జమిడికె మోతలతో వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, మోండా కార్పొరేటర్ కొంతం దీపిక, బేగంపేట ఏసీపీ గోపాకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ రామయ్య అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ ఈఓ రవి కాంత్ పలువురు ప్రముఖులకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా బాలంరాయిలోని బీఆర్‌నగర్‌లోని సీతాల పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జల పందిరితో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ, మహేంద్రహిల్స్‌లోని రాజరాజేశ్వరి దేవి, మారేడ్‌పల్లి రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.

అమ్మవారికి బంగారు బోనం..

బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్ నివాసం నుంచి అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ముప్పిడి గోపాల్ కుమార్తె రేవతి బంగారు బోనాన్ని ఎత్తుకొని జమిడికె మోతలు, డప్పుచప్పుళ్ల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, రవి, పరమేశ్, కృష్ణ, శ్రీను, వేణు, సాయి, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి పరిధిలో

సికింద్రాబాద్: బోనాల జాతర సీతాఫల్‌మండి పరిధిలోని అమ్మవారి ఆలయాల్లో ఆదివారం వైభవంగా జరిగింది. మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు. శనివారం రాత్రి 12 గంటలకు ఆలయ ఫౌండర్ ట్రస్టీ పరికిబండ కళాప్రకాశ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి మొదటి బోనం సమర్పించడంతో పండుగ ప్రారంభమైంది. కార్యక్రమంలో నాయకులు కొండల్ వెంకటేశ్వర్‌రావు, ఏకాంబరం, రాచమల్ల సంగీత్, పరికిబండ మోహన్, సంజీవ్, పొట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మేడిబావి పరిధిలో..

మేడిబావిలోని ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో కార్పొరేటర్ హేమ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి కృప అందరి మీద ఉండాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగీత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలంరాయి దండు మారెమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్

పూజల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ హేమ తదితరులు



బాలంరాయిలోని బీఆర్‌నగర్‌లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జల పందిరితో వస్తున్న బాల పోషన్న, కడప రాములు, దుర్గయ్య

దండు మారెమ్మ ఆలయంలో పూజలు చేసిన బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ రామయ్య, చిత్రంలో బంగారు బోనంతో రేవతి, నరేశ్ దంపతులు

సీతాఫల్‌మండి పరిధిలో బోనంతో ఆలయానికి వస్తున్న మహిళలు

మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయానికి వస్తున్న భక్తులు

పోతరాజులతో కలిసి బోనంతో ఆలయానికి వస్తున్న ఆలయ ఫౌండర్ ట్రస్టీ పరికిబండ కళాప్రకాశ్ కుటుంబ సభ్యులు

ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న నాయకులు

డిగ్రీ కోర్సుల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 4: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని డిగ్రీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

పీజీ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 7 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోరా!

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 4: న్యూబోయిగూడలోని డబుల్ బెడ్‌రూం గృహ సముదాయం సమీపంలోని ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని యునైటెడ్-డి క్లాస్ బస్తీ అసోసియేన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ.. ఆ స్థలంలోకి తాము వెళ్లి ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకొని ఆ స్థలంలో డబుల్ బెడ్రూం గృహసముదాయ వాసులకు కమ్యూనిటీ హాల్ లేదా కుట్టు శిక్షణ కేంద్రం గానీ నిర్మించి ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.

పద్మారావునగర్‌లో బోనాల ఉత్సవాలు

పద్మారావునగర్‌లోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. లష్కర్ జిల్లా సాధన కమిటీ అధ్యక్షుడు జి.పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు పూజలకు హాజరయ్యారు. నిర్వాహకులు హరిచారి, సాయిరాంచారి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. – బన్సీలాల్‌పేట్

నూకాంబిక అమ్మవారి బోనాలు ఆదివారం తిరుమలగిరి గౌరీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. భక్తులు సంప్రదాయ పూజలతో లలిత సహస్రపారాయణం, అమ్మవారి భక్తిగీతాలను ఆలపించారు. మహంకాళి కోలాట సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వ్యవస్థాపకుడు కిషోర్ కుమార్, కార్యనిర్వహణ కమిటీ సభ్యులు సత్యనారాయణ, బాబ్జి, రామారావు, చందర్, సావిత్రి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని పోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో ఆదివారం జరిగిన బోనాల జాతరలో అమ్మవార్లను లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ పరికిబండ కళాప్రకాశ్, నాయకులు బాల్‌రాజ్‌యాదవ్, కృష్ణముదిరాజ్, చికోటి శ్రీనివాస్, సునీల్ ముదిరాజ్, సామ్రాట్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. – సికింద్రాబాద్

కంటోన్మెంట్ ఒకటో వార్డు బాపూజీనగర్ నల్లపోచమ్మ దేవాలయంలో ఆదివారం అమవాస్య సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నంద కిషోర్, ప్రకాశ్ భాటియా, ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్, రామారావు, నరసింహ, నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం

సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలి

అమీర్‌పేట్, ఆగస్టు 4: ప్రజల్లో పటిష్ఠంగా ఉన్న పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ శ్రేణులు అంతా ఒక్కటై పని చేయాలని సనత్‌నగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కాసాని శ్రీశైలంగౌడ్ పేర్కొన్నారు. బీజేపీ సనత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు కన్నూరి క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి శ్రీశైలంగౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమీభవిష్యత్తులో జరిగే కార్పొరేషన్ ఎన్నికల నాటికి డివిజన్‌లో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని ఆయన శ్రేణులకు దిశానిర్దేశనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి సర్సింగ్‌రావు, ఎలిగెల దయానంద్, వెల్లాల రామ్మోహన్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన చర్యలను వివరించారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బన్సీలాల్‌పేట్ బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 4: బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆగస్టు 11, 12 తేదీల్లో బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో జరుగనున్న ఉత్సవాల సందర్భంగా ఆలయాల పరిసరాల్లో ఏర్పాట్లు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, శివకుమార్, ఎన్.మల్లేశ్, కల్యాణ్‌రాం, హరినాథ్ ఎమ్మెల్యేకు సమస్యలు తెలిపారు. పద్మారావునగర్, బోయిగూడ, బన్సీలాల్‌పేట్, బీజేఆర్‌నగర్, ఐడీహెచ్‌కాలనీ, జైనగర్, భోలక్‌పూర్, జైప్రకాశ్‌నగర్, సున్నంబట్టి ఆలయాల్లో ఉత్సవాలు జరుగుతాయన్నారు.

అధ్యక్ష పదవిపై ఆరోపణలు మానుకోవాలి

ఖైరతాబాద్, ఆగస్టు 4: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆ సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతనెల 23న జాతీయ అధ్యక్షుడు సెల్వం చేతుల మీదుగా అధ్యక్షుడిగా నియామకపు పత్రాన్ని అందుకున్నానని, సామాజికవర్గం అభ్యున్నతికి, వారికి సేలందించేందుకు ఈ పదవిని స్వీకరించానని తెలిపారు. కానీ నిన్నటి వరకు కొనసాగిన పాత కమిటీ తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తుందన్నారు. తన పదవిపై ఏదైనా ఆక్షేపణలు ఉంటే జాతీయ నాయకత్వాన్ని సంప్రదించాలని, కానీ అలా చేయకుండా కావాలనే దుష్ప్రచారం చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటానని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాలను పర్యటించి నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అఖిల భారత యాదవ మహాసభ, కృష్ణయాదవ్ గ్లోబల్ ఫెడరేషన్ సంయుక్తాధ్వర్యంలో ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో చట్టసభలకు ఎన్నికైన యాదవ ప్రజాప్రతినిధుల సత్కార కార్యక్రమాన్ని ఈ నెల 8న న్యూఢిల్లీ సంసద్‌మార్గ్‌లోని ఎన్‌డీఎంసీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కుమార్‌యాదవ్, చిన్న శ్రీనివాస్, చల్లా ఆనంద్, శ్రీనివాస్, శ్రీశైలం, లోకేశ్, మేకల కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ జిల్లా సాధన సమితి కన్వీనర్ల నియామకం

సికింద్రాబాద్, ఆగస్టు 4: లష్కర్ జిల్లా సాధన సమితి ఖైరతాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా మహేందర్‌బాబు, కోకన్వీనర్‌గా మహేశ్‌యాదవ్ నియామకం అయ్యారు. ఆదివారం సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటైతే కలిగే ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు ఖైరతాబాద్ బడా గణేశ్‌కు పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజ్‌యాదవ్, శైలేందర్, జగదీశ్‌గౌడ్, సునీల్‌ముదిరాజ్, శ్రీకాంత్, కృష్ణముదిరాజ్, అశోక్‌చారి, అజిజ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.4లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఆపద కాలంలో ఇది అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి పాల్గొన్నారు. – ఉస్మానియా యూనివర్సిటీ

బహుజనుల కోసం పోరాడేది బీఎస్పీ

ఖైరతాబాద్, ఆగస్టు 4: బహుజనుల కోసం అవిశ్రాంత పోరాటాలు చేసేది ఒక్క బీఎస్పీ పార్టీ మాత్రమేనని, ఆ పార్టీ సెంట్రల్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్ అన్నారు. లక్డీకాపూల్‌లోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత కాన్షీరాం, మాయవతి నిస్వార్థంగా బహుజనుల కోసమే పోరాడారని, పదవులను త్యాగం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పుపై ఇప్పటికే తమ అధినేత్రి మాయావతి తన వైఖరిని స్పష్టం చేశారని పేర్కొన్నారు. కానీ దీనిని రాజకీయంగా బీజేపీ వాడుకుంటున్నదని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ అదే ధోరణి కొనసాగుతున్నదని చెప్పారు. ఈ సమావేశంలో రిటైర్డ్ డీజీపీ, బీఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ డాక్టర్ పూర్ణచందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అడ్డగుట్ట, ఆగస్టు 4: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గాంధీ మోట్రో పిల్లర్ నంబర్ 1021 వద్ద ఈనెల 2న రాత్రి గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచారు. మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించే విధంగా దర్యాప్తును కొనసాగిస్తున్నామని సీఐ అనుదీప్ తెలిపారు.

హోంగార్డును ఢీకొట్టి పరార్

వెంగళరావునగర్, ఆగస్టు 4: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా వ్యాన్‌ను ఆపడానికి యత్నిస్తున్న హోంగార్డును ఓ డ్రైవర్ ఢీకొట్టి పరారయ్యాడు. మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఆర్‌నగర్‌లో ఐసీఐసీఐ బ్యాంక్ మలుపు వద్ద ట్రాఫిక్ పోలీసులు ఈనెల 3రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మైత్రీవనం నుంచి ఎస్ఆర్‌నగర్ వైపు వస్తున్న వ్యాన్ డ్రైవర్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించాడు. అక్కడున్న హోంగార్డు సుభాన్ అడ్డుగా వెళ్లి ఆపేందుకు యత్నించాడు. బారికేడ్లను వ్యాన్‌తో ఢీకొట్టి వాహనదారుడు పరారయ్యాడు. సుభాన్‌కు గాయాలయ్యాయి. వెంటనే అతడిని దవాఖానకు తరలించారు. సుభాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE ::CITY CIVIL COURTS:: AT SECUNDERABAD:
O.S.No.: 224 of 2022
Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 ... Plaintiff
AND
Mrs. B.Sushmitha ... Defendant
To
Mrs. B.Sushmitha W/o. B Ramesh
H.No.12-7-156/1, Mettuguda, Secunderabad-500017.
Please take notice that the above named plaintiff instituted the above suit against you as Defendant no.1 for recovery of Rs 6,48,519-00 PS. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 28-08-2024 at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.
By Order of the Court
Sd/- D.K. Lakshmi Kumari,
Advocate,
Flat no.304, Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II Uppal, Hyderabad, Pin Code- 500 039. Cell No. 99488 68080
Counsel for the Plaintiff